ఓపెన్ మాస్టర్ అథ్లెటిక్స్ ఇంటర్నేషనల్ చాంపియన్‌షిప్‌లో జిల్లా ఉద్యోగుల ప్రతిభ

జాతీయ పతాకంతో జిల్లా ఉద్యోగులు

కంఠేశ్వర్, అక్టోబర్ 13 : మలేషియా దేశంలోని కౌలాలంపూర్‌లో ఈనెల 12, 13 తేదీల్లో నిర్వహించిన 36 ఓపెన్ మాస్టర్ అథ్లెటిక్స్ ఇంటర్నేషనల్ చాంపియన్‌షిప్ పోటీల్లో నిజామాబాద్ జిల్లా విద్యుత్ ఉద్యోగులైన ఆశీలి గోపి, వాగ్మారె దినేశ్ ప్రతిభ చూపారు. వారు భారత దేశం తరపున ప్రాతినిధ్యం వహించి, పతకాలు సాధించారు. వ్యక్తిగత ఈవెంట్లలో వాగ్మారె దినేష్ 35+ వయస్సు కేటగిరీలో లాంగ్ జంప్‌లో గోల్డ్‌మెడల్, ట్రిపుల్ జంప్‌లో వెండి పతకం సాధించాడు. ఆశీలి గోపి 35+ వయస్సు కేటగిరీలో 110 మీటర్ల హర్డిల్ పరుగుపందెంలో వెండి పతకం, లాంగ్‌జంప్‌లో వెండి పతకం, ట్రిపుల్ జంప్‌లో కాంస్య పతకం సాధించారు. 4x400 రన్నింగ్ రిలేలో పాకిస్తాన్ దేశ జట్టును ఓడించి రజక పతకం సాధించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పలువురు అభినందించారు.

లారీ బైక్ ఢీ : ముగ్గురికి తీవ్రగాయాలు

వినాయక్‌నగర్, అక్టోబర్ 13 : నగరశివారులోని కాలూర్– దుబ్బ రోడ్డులో ఆదివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులకు తీవ్రగాయాలయ్యాయి. త్రీ టౌన్ ఎస్సై మహేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. గణేశ్, రాయుడి రాజు, మత్తు రాజు అనే యువకులు ద్విచక్రవాహనంపై వెళ్తుండగా ఎదురుగా వచ్చిన లారీ వారి బైక్‌ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో గాయపడిన ముగ్గురు యువకులను స్థానికులు నిజామాబాద్‌లోని ఓ దవాఖానకు తరలించారు. ఇందులో గణేశ్ పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యుల సూచన మేరకు హైదరాబాద్‌కు తరలించారు. గణేశ్ తల్లి కస్తూరీబాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మృతదేహం లభ్యం

వినాయక్‌నగర్, అక్టోబర్ 13 : నిజామాబాద్ నగర శివారులోని ఆరో టౌన్ పోలీస్‌స్టేషన్ ఏరియాలో ఉన్న ఓ కెనాల్‌లో శనివారం కుళ్లిపోయిన మృతదేహాన్ని స్థానికులు గుర్తించి, పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. మృతదేహం పూర్తిగా కుళ్లిపోయి ఉండడంతో ఆనవాళ్లు లభించలేదని పోలీసులు తెలిపారు. కాలువలో పడి మృతిచెంది ఉండవచ్చని పోలీసులు అనుమానం వ్యక్తంచేస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని, మృతదేహాన్ని ప్రభుత్వ దవాఖాన మార్చురీకి తరలించారు. అదృశ్యమైన వ్యక్తులకు సంబంధించిన కుటుంబీకులు ఆరో టౌన్ పోలీసులను సంప్రదించగలరని సూచించారు.

జిల్లాకేంద్రంలో చైన్‌స్నాచింగ్

- మహిళ మెడలో నుంచి

మూడు తులాల బంగారు గొలుసు చోరీ

వినాయక్‌నగర్, అక్టోబర్ 13 : జిల్లాకేంద్రంలోని బస్వాగార్డెన్ రోడ్డులో ఆదివారం ఉదయం ఓ మహిళ మెడలోంచి బంగారు గొలుసు తెంచుకుని పారిపోయిన ఘటన చోటు చేసుకున్నది. రోడ్డుపై నుంచి ఒంటరిగా నడుచుకుంటూ వెళ్తున్న మహిళ మెడలో నుంచి బైక్‌పై వచ్చిన దుండగులు చైన్‌ను లాక్కొని పరారయ్యారు. స్థానిక శ్రీనగర్‌కాలనీకి చెందిన అంజలి బస్వాగార్డెన్‌లో ఆమె పిల్లలకు కరాటే శిక్షణ నుంచి తీసుకువచ్చేందుకు వెళ్తుండగా... బైక్‌పై ఆమె వెనకాల నుంచి వచ్చిన ముగ్గురు దుండగులు మూడు తులాల బంగారు పుస్తెలతాడును లాగారు. చైన్ ముందు భాగం ఆమె పట్టుకోగా రెండు తులాల చైన్ ఆమె చేతికి వచ్చింది. మరో తులం భాగం చైన్ దుండగుల చేతికి వెళ్లింది. ఈ పరిణామానికి షాక్‌కు గురైన సదరు మహిళ దొంగ, దొంగ అరిచేలోగా దుండగులు అక్కడినుంచి పరారయ్యారు. బాధితురాలు నాలుగో టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. చైన్‌స్నాచింగ్ జరిగిన ఏరియాలోని సీసీ ఫుటేజ్‌లను పోలీసులు పరిశీలిస్తున్నారు. దుండగుల ఆనవాళ్లను ఓ సీసీ ఫుటేజ్‌లో పోలీసులు గుర్తించినట్లు సమాచారం.

పేకాటరాయుళ్ల అరెస్ట్

వినాయక్‌నగర్, అక్టోబర్ 13 : నగరంలోని ఫోర్త్ టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో పేకాడుతున్నారన్న సమాచారం మేరకు ఆదివారం రాత్రి పోలీసులు పేకాట స్థావరంపై దాడి చేశారు. పేకాడుతున్న నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి కొంతనగదుతో పాటు పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిపై ఫోర్త్ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.

సాటాపూర్ సంతలో బైక్ చోరీ

రెంజల్, అక్టోబర్ 13: మండలంలోని సాటాపూర్ సంతలో శనివారం తన బైక్ చోరీకి గురైనట్లు పశువుల వ్యాపారి అమేర్ ఖురొషి తెలిపారు. ఎడపల్లి మండలం జానకంపేట గ్రామానికి చెందిన ఆయన రైతు వేదిక వద్ద బైక్‌ను నిలిపి సంతలోకి వెళ్లాడు. తిరిగి రాగా బైక్ కనిపించలేదు.

ఇసుక టిప్పర్ పట్టివేత

రెంజల్, అక్టోబర్ 14: మండలం గుండా పట్టణానికి ఇసుక తరలిస్తున్న టిప్పర్‌ను రెంజల్ పోలీసులు పట్టుకున్నారు. బోధన్ మండలం పెగడపల్లి వైపు నుంచి రెంజల్ మీదుగా ఇసుక తరలిస్తున్న టిప్పర్‌ను పట్టుకున్న పోలీసులు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. జరిమానా కోసం సంబంధిత అధికారులకు అప్పగిస్తామని ఎస్సై సాయన్న ఆదివారం తెలిపారు.

దుర్గామాత విగ్రహాల నిమజ్జనం

కోటగిరిలో నిర్వహించిన శోభాయాత్రలో నృత్యాలు చేస్తున్న చిన్నారులు, పొతంగల్‌లో..

కన్నులపండువగా శోభాయాత్ర

అంబంలో నిమజ్జనానికి తరలుతున్న విగ్రహం

నమస్తే తెలంగాణ యంత్రాంగం, అక్టోబర్ 13 : అక్టోబర్ 13 : దేవీ శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజులపాటు మండపాల్లో విశేష పూజలందుకున్న దుర్గామాత విగ్రహాల నిమజ్జనం ఆదివారం సాయంత్రం ప్రారంభమైంది. అందంగా అలంకరించి వాహనాల్లో అమ్మవార్లను ఉంచి, కన్నుల పండువగా శోభాయాత్ర నిర్వహించారు. శోభాయాత్రకు మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికి,పూజలు చేశారు. ఈ సందర్భంగా భక్తి పాటలకు మాలధారులు, చిన్నారులు, యువతులు చేసిన నృత్యాలు, దాండియా ఆకట్టుకున్నాయి. అనంతరం విగ్రహాలను బాసర గోదావరి నదిలో నిమజ్జనం చేశారు.

జిల్లాకేంద్రలో సార్వజనిక్ సమితి ఆధ్వర్యంలో శోభాయాత్రను సిర్నాపల్లి గడి నుంచి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారయణ, మేయర్ నీతూకిరణ్ పాల్గొన్నారు. నగరంలోని ప్రాంతాల్లో దుర్గామాత విగ్రహాలను సోమవారం నిమజ్జనం చేయనున్నారు. జిల్లాలోని రుద్రూర్, డిచ్‌పల్లి, ఇందల్వాయి, మోస్రా, చందూర్, పొతంగల్ మండలాల్లోని వివిధ గ్రామాలతో పాటు పలు మండలాల్లో నిమజ్జన కార్యక్రమాలు చేపట్టారు. పొతంగల్ మండలం కల్లూర్ గ్రామంలోని మండపం వద్ద నిర్వహించిన వేలంలో అమ్మవారి చీరను రూ. 3 వేలకు ఎండీ అమీన్ దక్కించుకున్నారు.

బోధన్‌లో దుర్గామాత రథం వద్ద పూజలు నిర్వహిస్తున్న సబ్ కలెక్టర్ వికాస్ మహతో దంపతులు, అధికారులు, ప్రముఖులు

ఏర్గట్ల మండలం బట్టాపూర్‌లో దుర్గాదేవీ శోభాయాత్ర

సిర్నాపల్లి గడి వద్ద మంగళహారతులతో మహిళలు

నీలాలో దుర్గా మాత శోభాయాత్ర..

నవీపేటలో..

నిమజ్జన శోభాయాత్రపై పోలీసుల నిఘా

వినాయక్‌నగర్, అక్టోబర్ 13 : నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలో ఆదివారం నిర్వహించిన దుర్గామాత విగ్రహాల నిమజ్జన శోభాయాత్రకు అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగేనవార్ సిబ్బందిని ఆదేశించారు. శోభాయాత్రల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన బందోబస్తు నిర్వహణకు ఆదేశాలు జారీచేశారు. జిల్లాలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ ఏసీపీల పర్యవేక్షణలో సంబంధిత సీఐలు, ఎస్సైలు సిబ్బంది, స్పెషల్ పార్టీ బలగాలు బందోబస్తులో నిమగ్నమయ్యారు. ఏసీపీ రాజావెంకటరెడ్డి నగరంలోని వివిధ ఏరియాలో నిమజ్జనం కోసం తరలించే దుర్గామాత మండపాలను సందర్శించి, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. నిమజ్జన యాత్ర చేపట్టే అన్ని రూట్లలో పోలీసులు ప్రత్యేక నిఘాతో పాటు ప్రార్థనా మందిరాల వద్ద పికెట్‌ను ఏర్పాటు చేశారు. మొబైల్ పెట్రోలింగ్ పార్టీలతోపాఉట సీఐలు, ఎస్సైలు, సిబ్బంది బందోబస్తులో పాల్గొన్నారు.

పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపు

సీపీ ఆదేశాల మేరకు నిమజ్జన శోభాయాత్ర సాగే ప్రధాన రూట్లలో, అవసరమైన ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపు చేపట్టారు. ట్రాఫిక్ ఏసీపీ నారాయణ పర్యవేక్షణలో, సీఐ ఆధ్వర్యంలో ఎస్సైలు, సిబ్బంది నగరంలోని పూలాంగ్ చౌరస్తా, కంఠేశ్వర్ బైపాస్ రోడ్, బోధన్ బస్టాండ్, న్యాల్‌కల్ రోడ్ చౌరస్తాలో ట్రాఫిక్ మళ్లింపు చేపట్టారు. వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేశారు.

పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో ఆయుధ పూజ

వినాయక్‌నగర్ అక్టోబర్ 13 : నిజామాబాద్ జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో దసరా పండుగ సందర్భంగా శనివారం ఆయుధ పూజ నిర్వహించారు. వాహనాలతోపాటు బాండ్‌స్కాడ్, ఆయుధాలకు పండితుల ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. సీపీ కల్మేశ్వర్ సింగేనవార్ పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయుధాలు, వాహనాల పనితీరును స్వయంగా పరిశీలించారు. కార్యక్రమంలో అదనపు డీసీపీలు కోటేశ్వరరావు, శంకర్ నాయక్, బస్వారెడ్డి, ఆర్మ్‌డ్ రిజర్వ్ ఏసీపీ నాగయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్స్, ఎంటీ సెక్షన్, ఆర్మ్‌డ్ రిజర్వ్, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

రేపటి నుంచి ఇంటర్వ్యూలు

బోధన్, అక్టోబర్ 13: బోధన్ డివిజన్‌లోని రేషన్ డీలర్ల నియామకాలకు గాను ఈనెల 15 నుంచి 17 వరకు సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు సబ్ కలెక్టర్ వికాస్ మహతో ఆదివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. డివిజన్‌లోని 18 చౌకధరల దుకాణాలకు డీలర్ల నియామకాల ప్రక్రియలో భాగంగా గత నెల 29న బోధన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాత పరీక్షలు నిర్వహించారు. మొదటి ఐదు స్థానాల్లో మార్కులు సాధించిన వారికి మౌఖిక పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు.

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న 1999-2000బ్యాచ్ విద్యార్థులు

ఖలీల్‌వాడి, అక్టోబర్ 13 : జిల్లాకేంద్రంలోని మాణిక్‌భవన్‌లో 1999-2000 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. దసరా పండుగను పురస్కరించుకొని అలయ్-బలయ్ కార్యక్రమాన్ని జరుపుకొన్నారు. విద్యార్థి దశలోని జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో రవీందర్, గంగదాస్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

దీక్ష ప్రారంభం

నందిపేట్, అక్టోబర్ 13: మండల కేంద్రంలోని కేదారేశ్వర ఆశ్రమం వ్యవస్థాపకుడు మంగి రాములు మహారాజ్ ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది అనుష్ఠాన దీక్షను ప్రారంభించారు. దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని దీక్షను ప్రారంభించారు. ఆయా గ్రామాల నుంచి వచ్చిన వేలాది మంది భక్తుల భజనలు, భక్తి పాటల మధ్య మహారాజ్ ప్రత్యేక దీక్షా మందిరంలోకి వెళ్లారు. ఈ దీక్షలు 36 రోజుల పాటు కొనసాగుతాయి. కార్తీకపౌర్ణమికి ఆయన బయటికి వచ్చి భక్తులకు దర్శనం ఇస్తారు.

ఘనంగా దసరా సంబురాలు

సుభాష్‌నగర్, అక్టోబర్ 13 : జిల్లావ్యాప్తంగా దసరా వేడుకలను ప్రజలు ఆదివారం వైభవంగా జరుపుకొన్నారు. నూతన వస్త్రాలను ధరించి, ఆలయాలను దర్శించుకొని పూజలు చేశారు. సాయంత్రం ఆయుధపూజలు, జంబి పూజలు చేశారు. జిల్లాకేంద్రంలోని అమ్మవార్ల ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. జంబి పూజ అనంతరం కుటుంబీకులు, స్నేహితులు, బంధువులకు జంబిఆకు (బంగారం) అందజేసి పండుగ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. కర్మాగారాలు, ఫ్యాక్టరీలు, రైస్‌మిల్లుల్లో ఉదయం శక్తిపూజలు, ఆయుధపూజలు నిర్వహించారు. యజమానులు వాహనాలకు పూజలు చేసి, దిష్టి దండలు కట్టారు. వర్ని చౌరస్తా తదితర ప్రాంతాల్లో రావణ దహన కార్యక్రమం నిర్వహించారు. ఆర్యసమాజ్ ఆధ్వర్యంలో ధ్వజారోహణం, విశేష హోమం నిర్వహించారు. సాయంత్రం విజయదశమి శోభాయాత్రను ఆర్యసమాజం నుంచి గణపతుల బావి వరకు నిర్వహించారు. ఇందల్వాయి మండలకేంద్రంలో జంబి గద్దెను వీడీసీ ఆధ్వర్యంలో నిర్మించి, శనివారం ప్రారంభించారు.

వేల్పూర్ మండల కేంద్రంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి తన స్వగృహంలో అలాయ్‌బలాయ్ కార్యక్రమం నిర్వహించారు. పార్టీ శ్రేణులు, శ్రేయోబిలాషులు ఎమ్మెల్యేను కలిశారు. వారికి దసరా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్యకర్తలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. దసరా వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

మాదాపూర్‌లో జంబి చెట్టుకు పూజలు చేస్తున్న గ్రామస్తులు

చంద్రాయన్‌పల్లిలో జంబిచెట్టుకు పూజలు చేస్తున్న గ్రామస్తులు

ధర్పల్లి మండలం నీతాయిపేట్‌లో..

బోధన్ భీమునిగుట్ట వద్ద ..

రెంజల్‌లో రావణ సంహారం..

మోర్తాడ్‌లో రావణ సంహారం..

కమ్మర్‌పల్లిలో దసరా ఉత్సవాలకు హాజరైన గ్రామస్తులు

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

FLAT FOR SALE

★నూతనంగా నిర్మించిన అపార్ట్‌మెంట్‌లో 2BHK Flats అమ్మబడును. సంప్ర॥ శ్రీ గణేష్ రెసిడెన్సీ, శ్రీనగర్ కాలోని, వినాయక్ నగర్, నిజామాబాద్, సెల్: 7422998999.

NTZ-334472

CHANGE OF NAME

★I, Mohammad husamoddin (Old Names) S/o. Mohammad Ekramoddin, R/o.H.No.6-4-101, Street : Arfathpura, Mandal: KORATLA-505326, District Jagtial, Telangana, Have Changed My Name as MOHAMMAD HUSSAM UDDIN

NTK-325721

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే,

ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే

" పేరు మార్పిడి " ప్రకటన 4 లైన్లకు 250/-

ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే

GST వర్తించును

సెల్: 91827 77590

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నిర్మించిన రెండు రోజులకే డివైడర్ తొలగింపు

మధ్యలో తొలగించిన డివైడర్

నందిపేట్, అక్టోబర్ 13: డివైడర్‌ను నిర్మించిన రెండు రోజులకే కొంత భాగం తొలగించారు. డివైడర్‌కు మధ్యలో యూటర్న్‌ను అప్పటికప్పుడు ఏర్పాటుచేసేందుకు సిద్ధమయ్యారు. గ్రామస్తులు వ్యతిరేకించడంతో అధికారులు పనులు మధ్యలోనే నిలిపివేశారు.

మండల కేంద్రంలో పెట్రోల్ బంక్ చౌరస్తా నుంచి నంది విగ్రహం వరకు నాలుగు లైన్ల ఆర్‌అండ్‌బీ రోడ్డును నిర్మించారు. రోడ్డు మధ్య డివైడర్‌ను నిర్మిస్తున్నారు. ఈ నిర్మాణం దాదాపు పూర్తయింది. డివైడర్‌కు ఎక్కడెక్కడ యూటర్న్‌లు నిర్మించాలని ఆర్‌అండ్‌బీ అధికారులు ముందుగానే డిజైన్ చేసుకున్నారు. ఆ ప్రకారంగా యూటర్న్‌లు ఏర్పాటుచేశారు. రెండు రోజుల క్రితం కొంత భాగం డివైడర్‌ను తొలగించారు. అవసరం లేని చోట యూటర్న్ ఏర్పాటుచేస్తున్నారని గ్రామస్తులు వ్యతిరేకిస్తూ అధికారులతో వాగ్వివాదానికి దిగి యూటర్న్ పనులు నిలిపివేయించారు. ఒకరిద్దరికి లాభం చేసేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారని, తొలగించిన స్థానంలో యథావిధిగా డివైడర్ నిర్మించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. నియోజకవర్గ కీలక ప్రజాప్రతినిధి తన సమీప బంధువు (బావమరిది) కోసం ఇలా చేయిస్తున్నారన్న ప్రచారం జరుగుతోంది. ఈ విషయమై ఆర్‌అండ్‌బీ అధికారులను వివరణ కోరేందుకు ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.

సంక్షిప్తంగా..

- **రైతులకు మేలు చేసేందుకు కృషి-** ఆర్మూర్ టౌన్, అక్టోబర్13: రైతాంగానికి మేలు చేసే విధంగా తాము కృషి చేస్తున్నామని తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేశ్ రెడ్డి అన్నారు. పట్టణంలోని తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థలో కిసాన్ మిలాద్ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో టీజీఎండీసీ చైర్మన్ ఈరవత్రి అనిల్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.
- **ఎస్సీ-ఏ గ్రూపులో చేర్చాలని వినతి-** నవీపేట,అక్టోబర్ 13: అన్ని రంగాల్లో వెనుకబడిన ఎస్సీ 57 ఉప కులాలను ఎస్సీ-ఏ గ్రూపులో చేర్చాలని కోరుతూ ఆదివారం ఎస్సీ 57 ఉప కులాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీరగొండి బుచ్చన్నతోపాటు గోసంగి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గంధం రాజేశ్, ఇతర ప్రతినిధులు నిజామాబాద్‌లో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీని ఆదివారం కలిసి వినతి పత్రాన్ని సమరించారు.
- **యంచ బీజాక్షర క్షేత్రంలో యజ్ఞం-** నవీపేట,అక్టోబర్ 13: యంచలో నూతనంగా ఏర్పాటు చేసిన బీజాక్షర క్షేత్రాన్ని ఆదివారం సినీ నిర్మాత దిల్‌రాజ్ తేజస్వీని దంపతులు దర్శించుకున్నారు. వేద పండితుడు వేద విద్యానంద గిరి స్వామి తో నాలుకపై బీజాక్షరాలను రాయించుకున్నారు.
- **ఆర్ఎస్ఎస్ ఆవిర్భావ ఉత్సవాలు-** రెంజల్, అక్టోబర్ 14: ఆర్ఎస్ఎస్ శత వసంతాల పండుగను శనివారం కందకుర్తి, రెంజల్ ఇతర గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఆర్ఎస్ఎస్ వ్యవస్థపకుడు డాక్టర్ బలిరాం పంత్ హేడ్గేవార్ స్ఫూర్తితో దేశ రక్షణకోసం సైనికుల్లా పని చేయాలని వక్తలు సందేన్ని బోధించారు.
- **ఎమ్మార్పీఎస్ కమిటీ ఏర్పాటు-** పొతంగల్, అక్టోబర్ 13 : మండలంలోని సాయిబాబా ఫంక్షన్ హాల్‌లో ఎమ్మార్పీఎస్ బాన్సువాడ నియోజకవర్గ ఇనహచార్జి పోచీరాం ఆధ్వర్యంలో మండల కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వీరయ్య, ప్రధాన కార్యదర్శిగా సంగయ్య, ఉపాధ్యక్షులుగా సాయిలు, గణేశ్, లాలయ్య, అధికార ప్రతినిధిగా గంగారాం, ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షుడిగా హరిదాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ నెల 16న నిజామాబాద్‌కు మందకృష్ణ మాదిగ రానున్నారని, అనంతరం సభను జయప్రదం చేయాలని కోరారు.

పారిశుద్ధ్య సమస్యలు పరిష్కరించాలి

- సిబ్బందికి మున్సిపల్ కమిషనర్ ఆదేశం

కంఠేశ్వర్, అక్టోబర్ 13 : సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ మకరంద్ ఆదేశించారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. నగరంలోని 60 డివిజన్లలో ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే అధికారులకు తెలియజేయాలని, సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని సూచించారు. జిల్లాలో డెంగీ ప్రబలుతున్న నేపథ్యంలో శానిటేషన్ సభ్యులు చెత్తా చేదారం లేకుండా చూడాలని సూచించారు.

ధార్మిక కార్యక్రమాల్లో ముందు వరుసలో ఆర్యవైశ్యులు

కార్యక్రమంలో మాట్లాడుతున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్

సుభాష్‌నగర్, అక్టోబర్ 13 : ధార్మిక, ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాల్లో ఆర్యవైశ్యులు ముందుంటారని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. నగరంలోని కిషన్‌గంజ్‌లో ఉన్న ఆర్యవైశ్య సంఘం అధ్వర్యంలో దుర్గామాత ఉత్సవాల అభినందన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. హైదరాబాద్‌లోని పొట్టిశ్రీరాములు యూనివర్సిటీ పేరును ప్రభుత్వం పేరుమార్చే ప్రయత్నం చేస్తున్నదని, ఆర్యవైశ్యులంతా ఏకమై ఆ పేరును కొనిసాగించేలా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీఆర్పీ శ్రీనివాస్, సంపత్‌కుమార్ గుప్తా, చంద్రశేఖర్, బెజవాడ శ్రీనివాస్, ధన్‌పాల్ శ్రీనివాస్, లాభిశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఐక్యత కోసం ఆత్మీయ సమ్మేళనం

సుభాష్‌నగర్, అక్టోబర్ 13 : ప్రజలలో ధార్మికచింతన పెంపొందించేందుకు, ఐక్యత కోసం ప్రతిఏడాది ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. శ్రీ వ్యాసపురి కన్యకా పరమేశ్వరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నగరంలోని హైదరాబాద్ రోడ్డులో ఉన్న ఓ హోటల్‌లో ఆదివారం సాయంత్రం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. అన్ని రంగాల ప్రముఖులను ఒకే వేదికపై తీసుకరావడం సంతోషకరమన్నారు. మేయర్ నీతూ కిరణ్ మాట్లాడుతూ.. ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని దశాబ్ద కాలం నుంచి నిర్వహించడంపై నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ నాగభూషణం గుప్తా, రాజ్‌కుమార్ సుభేదార్, జగదీశ్‌గౌడ్, మాధవ్‌రావు, హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు.

గుండా మల్లేశ్‌కు ఘననివాళి

కోటగిరి (పొతంగల్)/ ఖలీల్‌వాడి, అక్టోబర్ 13 : దివంగత మాజీ ఎమ్మెల్యే గుండా మల్లేశ్ నాలుగో వర్ధంతిని కోటగిరి మండల కేంద్రంలోని సీపీఐ నాయకులు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గుండా మల్లేశ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా, మండల కార్యదర్శులు సుధాకర్, విఠల్ గౌడ్, ఓమయ్య, నల్ల గంగాధర్, బుడాల రాములు పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని నాయకులు గుండా మల్లేశ్ నాలుగో వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు కంజర భూమయ్య, రాజా రెడ్డి, రాజేశ్వర్, వెంకటేశం గుప్తా, రంజిత్, రాధాకుమార్, నర్సింగరావు, మల్లేశ్ పాల్గొన్నారు.

వేర్వేరు చోట్ల ఇద్దరి ఆత్మహత్య

మోర్తాడ్, అక్టోబర్ 13: మోర్తాడ్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులు శని, ఆదివారాల్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. ఎస్సై విక్రమ్ కథనం.. ఆనంద్(37) మద్యానికి బానిసై ముసలమ్మ చెరువు కాలువలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతదేహాన్ని శనివారం గుర్తించి పోస్టుమార్టానికి తరలించారు. నూతి కట్టు వెంకటేశ్(50) భార్యతో గొడవపడి, ఆరోగ్యం బాగాలేక మనస్తాపానికి గురై బస్టాండ్ ఎదురుగా ఉన్న బాగ్‌లో ఆదివారం చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున